# ఒంటరి వృద్ధ మహిళలే టార్గెట్

### చైన్‌స్నాచింగ్ దొంగ అరెస్ట్

బేగంపేట్, ఏప్రిల్ 25: ఇళ్లలో ఒంటరిగా ఉండే వృద్ధ మహిళలే లక్ష్యంగా బంగారు ఆభరణాల దోపిడీకి పాల్పడుతున్న పేరుమోసిన దొంగ పాపాని క్రాంతికుమార్(32)ను బేగంపేట పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి రూ.8 లక్షలు విలువచేసే 9.8 తులాల బంగారు ఆభరణాలు, హోండా సీబీ షైన్ మోటార్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం బేగంపేట పోలీసుస్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ గోపాలకృష్ణమూర్తి, ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు, డీఐ మధులతో కలిసి నార్త్ జోన్ డీసీపీ రశ్మీ పెరుమాళ్ వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలోని మధురా నగర్‌కు చెందిన పాపాని క్రాంతికుమార్ తొలుత చిన్నచిన్న వ్యాపారాలు చేస్తుండేవాడు. ఆ తరువాత జల్సాలు, జూదానికి అలవాటు పడి చోరీలు చేయడం మొదలుపెట్టాడు. హైదరాబాద్ పాటు తిరుపతి ప్రాంతాల్లో 14 సంఘునటల్లో ఇళ్లలో దొంగనాలకు పాల్పడ్డాడు. జైలుకు వెళ్లి వచ్చి తిరిగి చోరీలు చేయడం ప్రారంభించాడు. చిలకలగూడ పోలీసు స్టేషన్ పరిధిలో చోరీ చేసిన హోండా సీబీ షైన్ మోటార్ బైక్స్ బస్తీలు, కాలనీలు, అపార్ట్మెంట్లు ఉన్న ప్రాంతాల్లో తిరుగుతూ వృద్ధులైన మహిళలు ఒంటరిగా ఉండే ఇళ్లను చోరీలు చేయడం కోసం ఎంచుకునేవాడు. తలుపులు తెరచిఉన్న, మహిళలు ఒంటరిగా ఉన్న ఇళ్లలోకి చొరబడి వారి మెడలోని బంగారు గొలుసులు తెంచుకుని ఉడాయిస్తున్నాడు. ఇక అద్దె ఇల్లు కోసం వాకబు చేస్తున్నట్లు నటిస్తూ కూడా ఒంటరిగా ఉండే మహిళల ఒంటిపైని నగలు దోచుకుని పరారవుతుంటాడు. ఈ నెల 17వ తేదీన బేగంపేట పోలీసు స్టేషన్ పరిధిలోని మయూరి మార్గ్‌లో ఓ ఇంట్లోకి చొరబడి నిద్రిస్తున్న కమల అనే మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు తెంచుకుని పరారయ్యాడు. దీంతో బాధితులు బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి చోరీ సొత్తు రికవరీ చేశారు.

# బ్యాగులో ఉన్న డబ్బు మాయం

వెంగళరావునగర్: బ్యూటీ పార్లర్‌కు వెళ్లిన ఓ మహిళ బ్యాగులోని నగదు చోరీకి గురైన ఘటన ఎస్ఆర్‌నగర్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. మణికొండకు చెందిన కె.దివ్య అమీర్‌పేట్‌లోని రిలయన్స్ బ్యూటీ సెలూన్, వెయిట్‌లాస్ సెంటర్‌కు వెళ్లింది.పార్లర్‌కు వెళ్లే ముందు ఆమె బ్యాగులో రూ. 50వేలు ఉన్నాయి. దారిలో ఆమె పంజగుట్టలోని ఐసీఐసీఐ బ్యాంకులో రూ.25 వేలు డిపాజిట్ చేసింది. బ్యాగులో రూ.25 వేలు తీసుకుని వెళ్లింది. పార్లర్ సోఫా లో ఎప్పటిలాగే ఉంచి కాసేపటి తర్వాత వెళ్లిపోయారు. పార్లర్‌లోనే తన బ్యాగులో ఉన్న రూ.25 వేలు కాజేశారు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK)

బ్రాంచ్ ఆఫీస్: ప్లాట్ నెం. 1, బిందు ఎలగెన్స్, సర్వ నెం. 12,24, పేట్ బషీరాబాద్, కొంపల్లి, హైదరాబాద్-500067, టెలి నెం. 040-27164210.
ఇ-మెయిల్: kompally@canfinhomes.com, CIN No: L85110KA1987PLC008699

అనుబంధం- IV-A (నిబంధన 8 (6) చూడుము)

**స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6)కి సంబంధించిన నిబంధనతో పాటు ఆర్థిక ఆస్తుల భద్రత మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు చట్టం, 2002 కింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తిని కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, కొంపల్లి బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనం చేసుకొని కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్‌కు చెందిన బకాయి మొత్తమును ఋణగ్రహీతలైన శ్రీ నాగ మునెయ్య మేకల మరియు శ్రీమతి మేకల నాగమణి (హామీదారు: రమేష్ బుద్దె) ల నుండి తేది: 25-04-2025 నాటికి వడ్డీ మరియు ఇతర చార్జీలతో కలుపుకొని రూ.64,40,002/- (అరవై నాలుగు లక్షల నలభై వేల రెండు రూపాయలు మాత్రమే) వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని "ఎక్కడ ఎలా ఉన్నదో, ఏది ఎలా ఉన్నదో మరియు ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే" ప్రాతిపదికన తేది: 05-06-2025న అమ్ముటకు నిర్ణయించడమైనది. సదరు ఆస్తి యొక్క రిజర్వు ధర రూ.96,00,000/- (తొంభై ఆరు లక్షల రూపాయలు మాత్రమే) మరియు ధరావతు సొమ్ము రూ.9,60,000/- (తొమ్మిది లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే) గా నిర్ణయించడమైనది.

**స్థిరాస్తి వివరణ:**
తెలంగాణ, మేడ్చల్-మల్కాజ్‌గిరి, జిహెచ్ఎంసి కుత్బుల్లాపూర్ సర్కిల్, కుత్బుల్లాపూర్ గ్రామం యొక్క వెంకటేశ్వర నగర్ వద్ద సర్వే నెం.లు 20, 23 నుండి 27 లో కవర్ చేయబడిన బ్లాక్ నెం. 06 లో 145 చ.గజాలు లేదా 121.22 చ.మీ.ల విస్తీర్ణంలో ప్లాట్ నెం. 99 భాగంలో ఇంటి నెం. 4-6-286/1/1 యావదాస్తి. **భూమి యొక్క సరిహద్దులు: ఉత్తరం:** 30'-0' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 99 భాగం, **తూర్పు:** ప్లాట్ నెం. 99 భాగం, **పడమర:** ప్లాట్ నెం. 98.

తాకట్టు రుణభారాలు: లేవు

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలను అధికారిక వెబ్‌సైట్ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ (https://www.canfinhomes.com/SearchAuction.aspx) వద్ద లభించును. https://www.bankeauctionwizard.com లింకును రెఫర్ చేయండి.

తేది: 26-04-2025, ప్రదేశం: హైదరాబాద్ సం/-అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

# సిటీలో 208 మంది పాకిస్థానీయులు

- పట్టణంలో కట్టుదిట్టమైన పోలీసు భద్రత
- పాకిస్థానీయుల వివరాలపై కేంద్రం ఆరా
- వెనక్కి పంపాలంటూ హోం మంత్రి అమిత్‌షా ఆదేశాలు
- సిటీలో పోలీసుల స్పెషల్ వెరిఫికేషన్ డ్రైవ్
- గడువు ముగిసిన తర్వాత ఉంటే కఠిన చర్యలు



సిటీబ్యూరో/ చార్మినార్, ఏప్రిల్ 25 (నమస్తే తెలంగాణ): పహల్గాం ఉగ్రవాద దాడి నేపథ్యంలో సిటీలో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. సున్నిత ప్రాంతాలపై దృష్టి పెట్టడంతో పాటు హైదరాబాద్‌లో ఉన్న పాకిస్తానీయులను వెనక్కు పంపడంపై కేంద్రం నుంచి ఆదేశాలు వచ్చిన కారణంగా వారి వివరాలపై ఆరాతీస్తున్నారు. ఇప్పటివరకు ఎస్‌బీలో రిజిస్టర్ చేసుకున్నవారెందరు, ప్రస్తుతం అనధికారికంగా ఎంతమంది ఇక్కడ నివాసముంటున్నారు. అసలు వారు చేస్తున్న పనులేంటనే విషయాలపై స్పెషల్ బ్రాంచ్ పోలీసులు పాతబస్తీలోని పలుప్రాంతాల్లో తమ ఇన్‌ఫార్మర్లను అడిగితెలుసుకుంటున్నారు. ప్రస్తుతం నగరంలో రెండు ప్రధాన కార్యక్రమాలు జరగనున్న నేపథ్యంలో అడుగడుగునా కట్టుదిట్టమైన భద్రత కూడా ఏర్పాటు చేశారు. మరోవైపు కేంద్రం అన్ని రాష్ట్రాలలో ఉన్న పాకిస్తానీయులను వెనక్కు పంపాలంటూ ఆదేశాలు జారీ చేశారు. కేంద్రహోంమంత్రి అమిత్‌షా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడారు. ఈ మేరకు ముందుగా స్థానికంగా ఉంటున్న పాకిస్తానీయులను గుర్తించి వారి వివరాలను కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందని తెలిపారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశం కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద ఎవరైనా ఉంటే 48 గంటల్లో దేశం విడిచి వెళ్లాలని కేంద్రం ఆదేశాలిచ్చింది. మెడికల్ వీసాలు పొందిన వారికి మాత్రం ఏప్రిల్ 29వ తేదీ వరకు అవకాశం ఉంది.

### పోలీసుల స్పెషల్ వెరిఫికేషన్ డ్రైవ్..

భారత్‌తో పాకిస్తాన్ సంబంధాలపై నీలినీడలు కమ్ముకున్నాయి. దేశంలో ఉన్న పాకిస్తానీయులను బయటకు పంపడానికి కేంద్రం సిద్ధమైంది. ఈమేరకు అన్ని రాష్ట్రాలకు ఆదేశాలిచ్చింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో పాకిస్తానీయుల వివరాల సేకరణలో ఇంటిలిజెన్స్ పోలీసులు నిమగ్నమయ్యారు. హైదరాబాద్‌కు వచ్చే అన్ని దేశాల వాళ్లు తమ వివరాలను శంషాబాద్‌లోని మామిడిపల్లి వద్దనున్న ఫారినర్స్ రీజనల్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్టర్ చేసుకోవాలి. పాక్, బంగ్లా దేశీయులు మాత్రం పాతబస్తీలోని పురానాహవేలిలో ఎస్‌బీ ఆధీనంలో ఉన్న పాక్, బంగ్లా కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ఈ విభాగంలో ఇప్పటివరకు 208 మంది పాకిస్తానీయులు రిజిస్టరై ఉన్నారు. ఇందులో లాంగ్ టర్మ్ వీసా కలిగినవాళ్లు 156 మంది ఉన్నారు. ఇక్కడి వారిని వివాహం చేసుకున్న వారితో పాటు వారి రక్త సంబంధీకులకు ఈ వీసాలు జారీ చేస్తూ ఉంటారు. మరో 13 మంది విజిట్, బిజినెస్ వీసాలు(షార్ట్ టర్మ్)వీసాలు కలిగి ఉండగా, మిగతావన్నీ మెడికల్ వీసాలని పోలీసులు చెబుతున్నారు. నగరంలోని పాకిస్థానీల్లో సార్క్ వీసా కలిగిన వాళ్లెవరూ లేరని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో నగరంలోని పాకిస్తానీయులు ఎక్కువగా నివసిస్తున్న పాతబస్తీ ప్రాంతంలో పోలీసులు స్పెషల్ వెరిఫికేషన్ డ్రైవ్ చేపట్టారు. వీసా గడువు ముగిసిన తర్వాత కూడా ఇంకా ఎంతమంది అక్రమంగా హైదరాబాద్‌లో ఉన్నారనే దిశగా పోలీసుల డ్రైవ్ జరుగుతోంది. మరికొందరు బిజినెస్, మెడికల్ వీసాలపై వచ్చి ఇక్కడే ఆధార్‌కార్డులు, రేషన్‌కార్డులు తయారు చేసుకుని తమ ఐడెంటీని మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారని వారి విషయంలో కూడా పోలీసులు సీరియస్‌గా తీసుకుంటున్నారు. నగరంలో ఉన్న పాకిస్తానీల్లో ప్రస్తుతం ఎంత మంది హైదరాబాద్ లో ఉన్నారు.. ఎవరెవరు పాకిస్తాన్‌కు రిటర్న్ వెళ్లారనే వివరాలను ఇమ్మిగ్రేషన్ నుంచి పోలీసులు తీసుకుంటున్నారు. మరి ఇప్పటివరకు ఎంతమంది వెళ్లారనేది మాత్రం ఖచ్చితమైన వివరాలు ఇంకా పోలీసులకు అందలేదు. మరోవైపు కేంద్రం చాలా సీరియస్‌గా సిటీలో ఉన్న పాకిస్తానీయులను వెనక్కు పంపాలని ఆదేశాలు జారీ చేయడంతో వారిలో కొందరు ఇప్పటికే అజ్ఞాతంలోకి వెళ్లినట్లు సమాచారం. పాతబస్తీలోని పలుప్రాంతాల్లో ఈ విధంగా తలదాచుకున్నవారి వివరాలు సేకరిస్తూనే వారిని బలవంతంగా తిరిగి వెనక్కు పంపడానికి పోలీసులు ప్రయత్నం చేస్తున్నారు. గడువు ముగిసిన తర్వాత ఎవరైనా ఉన్నట్లుగా తేలితే వారిని, వారికి ఆశ్రయమిచ్చిన వారిపై కఠినచర్యలు తప్పవని, ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశమని పోలీసులు హెచ్చరించారు.

### పోలీస్ నిఘాలో భాగ్యనగరం..!

పహల్గాం ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో సిటీ పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హెచ్ఐసీసీలో శుక్ర, శనివారాల్లో భారత్ సమ్మిట్, వచ్చేనెల 7 నుంచి 31 వరకు మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఈ కార్యక్రమాల్లో పాల్గొనడానికి వచ్చే వారంతా హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న హోటల్స్‌లో బసచేయనున్నారు. దేశంలో టెర్రరిస్ట్ హిట్ లిస్ట్‌లో ఉండే నగరాల్లో హైదరాబాద్ ఒకటి కావడంతో భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తున్నారు. నిఘావర్గాలు ఎప్పటికప్పుడు హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్లతో కోఆర్డినేట్ చేసుకుంటూ తాజా పరిణామాలను, సిటీలో జరుగుతున్న వ్యవహారాలను ప్రత్యేకించి సున్నితమైన ప్రాంతాల్లో అనుమానాస్పద కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలుస్తోంది. నగరంలో అనుమానిత, సున్నిత, సమస్యాత్మక ప్రాంతాల్లో పికెటింగ్ ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక కార్యక్రమాలు, జాతీయ, అంతర్జాతీయ అతిథుల రాక సందర్భంగా తనిఖీలు కూడా ముమ్మరం చేశారు. ఉగ్రవాద దాడులు ఎక్కడ జరిగినా హైదరాబాద్ మూలాలకు లింక్ ఉండే అవకాశముంటుందని,అందుకోసమే దేశంలో ప్రధాన నగరాల్లో ఒకటిగా హైదరాబాద్‌లో ఇటువంటి సమస్యలు తలెత్తినప్పుడు హైఅలర్ట్ ప్రకటించి భద్రత పెంచుతామని ఒక పోలీస్ అధికారి తెలిపారు.

### నల్లరిబ్బన్లతో ముస్లింల ప్రార్థనలు..!

పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా మక్కామసీదులో ముస్లింలు నల్ల రిబ్బన్లు ధరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉగ్రవాద దాడిపై ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ పిలుపుతో పెద్దఎత్తున అక్కడికి చేరుకున్నారు. ప్రార్థనల అనంతరం పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొంతదూరం ర్యాలీ నిర్వహించారు.మరోవైపు శాస్త్రిపురంలోని మసీదు వద్ద నమాజ్‌కు ముందు అసదుద్దీన్ ఒవైసీ నల్ల రిబ్బన్లు పంపిణీ చేశారు. ఆయన నల్ల రిబ్బన్‌ను ధరించి ప్రార్థనల్లో పాల్గొన్నారు.

# అవకాడో రాలే.. డబ్బులు పాయే..!

### రూ.2.6లక్షలు కోల్పోయిన బాధితుడు



సిటీబ్యూరో, ఏప్రిల్, 25(నమస్తే తెలంగాణ): అవకాడో ఫ్రూట్స్ లోడ్ పంపిస్తామంటూ ఆన్‌లైన్లో ఆర్డర్లు తీసుకుని చివరకు రిపేర్లు, చలాన్లు, సొంత ఖర్చులంటూ రూ.2.6లక్షలు దోచేశారు సైబర్ నేరగాళ్లు. హైదరాబాద్‌కు చెందిన 23 ఏళ్ల బాధితుడు జస్ట్ డయల్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయడానికి అవకాడోల కోసం వెతుకుతున్నప్పుడు విజయవాడకు చెందిన బాలాజీ ట్రేడర్స్ అనే వ్యక్తి అవకాడోలను సరఫరా చేస్తానని చెప్పారు. ఈ క్రమంలో బాలాజీ ట్రేడర్స్‌కు చెందిన ప్రతినిధులు బాధితుడిని సంప్రదించారు. స్కామర్లు అవకాడోలను డెలివరీ చేయడంలో భాగంగా ఫ్యుయెల్ ఖర్చులు అడగగా బాధితుడు ఒప్పుకున్నాడు. తర్వాత వెహికల్‌రిపేర్ అంటూ కొన్ని డబ్బులు, ఆ తర్వాత ట్రాఫిక్ పోలీసులు ఆపేశారంటూ మరికొన్ని డబ్బులు కావాలంటూ అడగగా బాధితుడు చెల్లించాడు. ఈ నేపథ్యంలో స్కామర్ తన కుమారుడు గతంలో పంపిన డబ్బులు దుర్వినియోగం చేశాడని, వ్యక్తిగత అవసరాల నిమిత్తం కొన్ని డబ్బులు కావాలంటూ అడిగి జరిగిన దానికి తనను క్షమించాలని కోరి బాధితుడిని నమ్మించాడు. బాధితుడి నమ్మకాన్ని పొందడానికి ఒక చెక్ ఫోటో పంపగాదానిని నమ్మి మళ్లీ డబ్బు ట్రాన్స్‌ఫర్ చేశాడు. ఇదంతా కేవలం అవకాడో ఫ్రూట్స్ లోడ్ తెస్తున్న పేరుతో స్కామర్ బాధితుడిని మోసం చేయడమే కాక, మరింత డబ్బు పంపాలంటూ బెదిరించాడు.ఈ విషయం తన తల్లిదండ్రులకు చెబితే ఏమంటారోనన్న భయంతో మొత్తం రూ.2.60లక్షలు పంపాడు. తాను మోసపోయిన విషయం సైబర్ క్రైమ్ పోలీసులకు చెప్పి ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఖరీదైన బాటిళ్లలో చీప్ లిక్కర్

### 'ట్రూప్స్ బార్' యూత్ కాంగ్రెస్ నేతదిగా ప్రచారం



సిటీబ్యూరో, ఏప్రిల్ 25 (నమస్తే తెలంగాణ):ప్రభుత్వ మద్యం డిపోల నుంచి మద్యం తీసుకోకుండా బార్‌ను ఎలా నిర్వహిస్తున్నారనే అనుమానంతో రంగారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ జీవన్ కిరణ్ తన బృందంతో కలిసి గురువారం రాత్రి అయ్యప్ప సొసైటీ ప్రాంతంలో ఉన్న ట్రూప్స్ బార్‌పై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఖరీదైన మద్యం బాటిళ్లలో చౌక ధర కలిగిన మద్యాన్ని కలుపుతున్న కూకట్‌పల్లికి చెందిన సత్యనారాయణ, పునీత్ పట్నాయక్‌లను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిర్వాహకులు ప్రభుత్వానికి లైసెన్స్ ఫీజు చెల్లించకపోవడమే కాకుండా, నిబంధనలకు విరుద్ధంగా మద్యాన్ని వైన్ షాపుల నుంచి కొనుగోలు చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. అంతే కాకుండా ఖరీదైన మద్యం బాటిళ్ల సీల్‌ను అనుమానం రాకుండా తీసి, అందులో నుంచి సగం మద్యాన్ని మరో సీసాలోకి నింపి, ఆ సగం సీసాలో నీరు, చౌకధర గల మద్యాన్ని నింపుతున్నట్లు విచారణలో నిందితులు వెల్లడించినట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో రూ.1.48 లక్షల విలువైన 75 కల్తీ మద్యం బాటిళ్లు, 55 ఖాళీ మద్యం సీసాలను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బార్ యజమాని ఉదయ్‌కుమార్‌రెడ్డి, కల్తీ మద్యం తయారు చేసిన మేనేజర్ సత్యనారాయణ, బార్ ఉద్యోగి పునీత్ పట్నాయక్‌లపై కేసు నమోదు చేసి, షోకాజ్ నోటీసు జారీచేశారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును లింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్ అధికారులకు అప్పగించారు. కాగా, 'ట్రూప్స్ బార్'కు సంబంధించిన లైసెన్స్‌ను నిర్వాహకులు రెన్యువల్ సైతం చేయించుకోలేదు. అంతేకాకుండా మద్యం డిపోల నుంచి మద్యాన్ని కూడా తీసుకోకుండానే బార్‌ను మాత్రం నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా బార్ లైసెన్స్‌ను రెన్యువల్ చేయించకపోవడమే కాకుండా కల్తీ మద్యం దందా నిర్వహిస్తున్న ట్రూప్స్ బార్ అండ్ రెస్టారెంట్ ఓ యూత్ కాంగ్రెస్ నాయకుడిదిగా ప్రచారం జరుగుతోంది.



# నార్కోటిక్స్ వింగ్ సభ్యులకు సీపీ అభినందనలు

సిటీబ్యూరో, ఏప్రిల్ 25(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ నగరంలో డ్రగ్స్ నిరోధానికి కృషి చేసి ముగ్గురు ప్రధాన డ్రగ్ కింగ్‌పిన్‌లను అరెస్ట్ చేయడంతో పాటు 36 కేసులను విజయవంతంగా పరిష్కరించిన హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ ను పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ప్రత్యేకం గా అభినందించి వారికి రివార్డులు అందజేశారు. బషీర్‌బాగ్‌లోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం నార్కోటిక్స్ వింగ్ సభ్యులు సీపీని కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆనంద్ హెచ్‌న్యూ టీమ్ ఇన్‌స్పెక్టర్లు డేనియల్ శాంతికుమార్, కె.శ్రీనివాస్‌లతో పాటు 80 మంది సిబ్బందికి ప్రత్యే క ప్రశంసాపత్రాలు, నగదు పురస్కారాలు అందించారు.

# పెట్రోల్ బంక్‌లో దొంగతనం

### ముగ్గురు అరెస్ట్

చార్మినార్, ఏప్రిల్ 25 :పెట్రోల్ బంక్‌లో దొంగతనానికి పాల్పడిన నిందితులను మీర్ చౌక్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. నవాబ్‌సాబ్ కుంటప్రాంతానికి చెందిన మహ్మద్ ఇస్మాయిల్ అలియాస్ అబ్దుల్ రహీమ్ పటేల్ ఇంటర్ విద్యార్థి(23) అబ్దుల్ రెహమాన్ (23) మహ్మద్ అక్బర్ (20)స్నేహితులు. ఈ ముగ్గురు సులువుగా నగదు సంపాదించాలంటే చోరి చేద్దామని ప్లాన్ వేసుకున్నారు. ఇస్మాయిల్, అక్బర్‌లు వాహనం రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్‌ను తొలగించి పెట్రోల్ బంక్‌లోకి ప్రవేశించారు. అక్కడ విధుల్లో ఉన్న రాజును అక్బర్ సమీపించి రూ.100 పెట్రోల్ పోయమని, క్యూ ఆర్ కోడ్ ద్వారా నగదు చెల్లిస్తానని రాజుతో చెబుతూ ఫోన్‌లో ఇతరులతో మాట్లాడుతున్నట్లు యాక్ట్ చేస్తున్నాడు. అంతలోనే వచ్చిన మరో బైక్‌కు రాజు పెట్రోల్ పోస్తున్నాడు. అదే అదునుగా అక్బర్ రాజు చేతిలో ఉన్న 19వేల నగదును తస్కరించారు. సీసీ ఫుటేజీల ద్వారా నిందితులను శుక్రవారం అదుపులోకి తీసుకున్నామని, వారి వద్ద నుండి నగదు తోపాటు చోరీకి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని ఇన్‌స్పెక్టర్ రవీందర్ తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నామని తెలిపారు.

# 2నుంచి ఎల్‌వీఆర్ బాస్కెట్‌బాల్ టోర్నీ

హైదరాబాద్, ఆట ప్రతినిధి: ఆర్‌బీవీఆర్‌ఆర్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో మే 2 నుంచి 9వ తేదీ వరకు ఎల్‌వీఆర్ స్మారక బాస్కెట్‌బాల్ టోర్నీ జరుగనుంది.చాదర్‌ఘాట్ విక్టరీ ప్లే గ్రౌండ్స్ వేదికగా జరుగనున్న ఈ టోర్నీలో మహిళల, పురుషుల విభాగాల్లో పోటీలు జరుగనున్నాయి. టోర్నీలో పోటీపడాలనుకునే వారు ఈనెల 29లోగా నిర్వాహకులు ప్రసాద్, అమృత్‌రాజ్‌ను ఈ (9948091137, 9989058084) నంబర్లలో సంప్రదించవచ్చని తెలంగాణ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు.

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**GOLD FINANCE**

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-329239

**OLD AGE HOME**

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296.
NT-336465

**PLOT FOR SALE**

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877.
NT-330671

★శ్రీశైలం హైవే "Fourth City Future City"కి దగ్గర కడ్తాల్ టౌన్‌లో DTCP అప్రూవ్డ్‌తో 167 & 183 గ|| ఓపెన్ ప్లాట్స్ కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం, స్పాట్ రిజి||, సైట్ విజిట్ కోసం సంప్ర: 8179721155.
NT-330883

**HMDA PLOTS**

★HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10, బండరావిరాల (తారామతిపేట్) 100 Ft. Road Facingలో Premium Villa Plots, స్పాట్ రిజి||, బ్యాంక్ లోన్స్. 8464919899.
NT-336402

**HOUSE FOR SALE**

★Chance Property Chanakyapuri, L.B. Nagar, Modern Villa, 258 yds., 7BHK, 4500 Sft., 24 Hours Water, Security, Near Kamineni, Metro, Deerpark. Call: 7670909922.
NT-336480

**INSURANCE**

★స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా చేరడానికి సంప్రదించండి. ఫోన్: 9000543747.
NT-330862

**WANTED**

jobs Apply Now!

★ప్రముఖ కంపెనీలో పని చేయుటకు "సేల్స్ మేనేజర్లు" మరియు "Accountants" (అకౌంటెంట్లు) కావలెను. Qualification: Degree / MBA, Salary: 20,000 + Incentives + Petrol Allowance. Contact: 8096403602.
NT-330861

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్, డోర్ 2 డోర్ యువతీ/యువకులు కావలెను. జీతం: 25 వేలు. ఫోన్: 7670867600.
NT-325301

★HMDA & DTCP & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS/AGMS/DGMS/GMS కావలెను. 7981217883.
NT-325306

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో చేరండి... మంచి ఆదాయం సంపాదించుకునే సువర్ణ అవకాశం. అన్నిరంగాలవారు, గృహిణులు, రిటైర్డ్ ఉద్యోగులు Full/Part Time. Ph: 9866607469.
NT-336351

★అర్జెంటుగా స్త్రీ/పురుషులు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం కలదు @ L.B.నగర్ & ECIL. సంప్రదించండి: 9392663777, 9246663777.
NT-325308

**CHANGE OF NAME & D.O.B.**

★I, Smt. SWAROOPA RANI, W/o. Medhidodi Devadas, R/o. H.No. 8-3-229/D/61/3, Venkata Giri, Hylam Colony, Hyderabad, Telangana-500 045, have declare that I have Changed My Name and Date of Birth from SWAROOPA RANI, 01-12-1961 to MEDHIDODI SWAROOPA RANI, 01-12-1966.
NT-330884

**CHANGE OF NAME**

★I, Service No: 13921128, Rank: Ex-NK, Name: MEDHIDODI DEVADAS, S/o. Medhidodi Beemaiah, R/o. H.No. 8-3-229/D/61/3, Venkata Giri, Hylam Colony, Hyderabad, Telangana-500 045, have declare that DEVADAS and MEDHIDODI DEVADAS belongs to me as one same person. Henceforth, shall be known as MEDHIDODI DEVADAS.
NT-330884

★I, DEEPA REDDY SINGIREDDY, D/o. Yennu Shiva Shanker, R/o. Plot No. 9, Vivekananda Colony, Chintal Bazar, Bolarum, Secunderabad-500 010, have Changed My Name from DEEPA SINGIREDDY to DEEPA REDDY SINGIREDDY for all purposes.
NT-341815

**LOST**

★I, PALADUGU JASHWANTH, S/o. Paladugu Srinivas, presently R/o. H.No. 13-23-39/107, 1st Floor, Siva Sai Flora, Flat No. 107, Netaji Nagar, Saroornagar, Hyderabad, Ranga Reddy Dist. Lost My Passport No: W6143140, while traveling from Xerox Centre to My Institute at Dilsukhnagar on 24-04-2022. If anyone found, please Contact: 7995836536.
NT-336353

★I, ABDUL NAWAZ KHAN, S/o. Abdul Jabbar Khan, R/o. 12-10-586/1/1/B, Neelaveni Residency, Near Turning Point Hotel, Warasiguda, Sitaphalmandi, Hyderabad, Telangana. Lost My Original Indian Passport No: L7834133, while shifting House. If found, please Cont: 7386701988.
NT-329142

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L: 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

# విద్యార్థినుల వీడియోలు తీసిన వార్డెన్

### ఆందోళనకు దిగిన విద్యార్థులు
### వీబీఐటీ కళాశాల వద్ద ఉద్రిక్తం

ఘట్‌కేసర్, ఏప్రిల్ 25: హాస్టల్ వార్డెన్ విద్యార్థినుల ప్రైవేటు వీడియోలు,ఫొటోలు తీసి ఇతరులకు పంపిస్తున్నారని ఆరోపిస్తూ వీబీఐటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు శుక్రవారం తరగతులను బహిష్కరించి కళాశాల ముందు ఆందోళనకు దిగారు. దీంతో కళాశాల వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి అవుషాపూర్ శివారులోని విజ్ఞాన భారతి ఇంజనీరింగ్ కళాశాలలో బాలికల హాస్టల్ వార్డెన్‌గా రూప విధులు నిర్వహిస్తుంది. ఆమె ఇటీవల విద్యార్థినుల ప్రైవేటు ఫొటోలు, వీడియోలు తీసి ఇతరులకు పంపిణీ చేస్తున్నట్లు విద్యార్థినులు గుర్తించారు. ఈ రోజు అనుమానం వచ్చిన విద్యార్థినులు ఆమె ఫోన్ లాక్కుని చూడగా అందులో విద్యార్థినుల, వీడియోలు, ఫొటోలు కనిపించాయి. వాటిని బాయ్స్ హాస్టల్ చీఫ్ వార్డెన్ సత్యనారాయణకు పంపిస్తున్నట్లు గుర్తించి ఆందోళనకు దిగారు. కళాశాలలోని అన్ని తరగతుల విద్యార్థిని విద్యార్థులు తరగతులు బహిష్కరించి కళాశాల గేటు వద్దకు వచ్చి వార్డెన్ రూప, చీఫ్ వార్డెన్ సత్యనారాయణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వెంటనే సస్పెండ్ చేసి పోలీస్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వారిపై చర్యలు తీసుకునే వరకు ఆందోళన విరమించేది లేదని భీష్మించుకుని ఆందోళనకు దిగారు. దీంతో ఘట్‌కేసర్ పోలీసులు రంగ ప్రవేశం చేసి విద్యార్థులను శాంతింప చేసేందుకు ప్రయత్నించారు. వార్డెన్ రూప, చీఫ్ వార్డెన్ సత్యనారాయణలను సస్పెండ్ చేసేవరకు ఊరుకునే ప్రసక్తే లేదని చెప్పారు. విషయం కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా ఇద్దరు ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించడంతో ఆందోళన విరమిచ్చారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతామని పోలీసులు తెలిపారు.



అవుషాపూర్ లోని వీబీఐటీ కళాశాల వద్ద తరగతులు బహిష్కరించి ఆందోళన చేస్తున్న విద్యార్థిని విద్యార్థులు..

### చర్యలు తప్పవు

**రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి పద్మజారాణి**

ఘట్‌కేసర్, ఏప్రిల్ 25: వీబీఐటీ కళాశాలలో విద్యార్థునులపై వేధింపులు జరిగినట్లు రుజువైతే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి పద్మజారాణి హెచ్చరించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అవుషాపూర్‌లోని విజ్ఞాన భారతి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినుల ప్రైవేటు వీడియోలను హాస్టల్ వార్డెన్ రూప తీసి చీఫ్ వార్డెన్ సత్యనారాయణకు పంపించారని ఆరోపిస్తూ ఆందోళనకు దిగడంతో సమాచారం అందుకున్న రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి పద్మాజారాణి శుక్రవారం కళాశాలను సందర్శించి సంఘటనపై విచారణ జరిపి వివరాలు సేకరించారు. విద్యార్థినులకు జరిగిన అవమానం గురించి అడిగి తెలుసుకున్నారు. జరిగిన సంఘటనపై కళాశాల హాస్టల్ వార్డెన్ రూప, చీఫ్ వార్డెన్ సత్యనారాయణ పాత్ర పై విచారణ జరిపి వివరాలు సేకరించారు. సమగ్ర విచారణ అనంతరం నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు.